నేటి దినపత్రిక
17వ
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,11 ఆగస్టు 2024



## వార్లకోడు భూమి కబ్జా...?

### బరి తెగించిన అక్రమార్కులు !
### ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు
### -చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం




కైకలూరు,మేజర్‌న్యూస్:ఎక్కడ చూసినా భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలతో కైకలూరు ప్రాంతాన్ని హడలెత్తిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జాకి గురైన సంగతి విధితమే. అంతేకాకుండా డ్రైన్ మార్జిన్ కూడా కబ్జా చేసిన వైనం" వివరాల్లోకి వెళితే కైకలూరు గ్రామ పంచాయతీలోని పెద్ద మసీదు దగ్గరలో వార్లకోడుడ్రైన్ మార్జిన్‌ని ఆక్రమించుకుని భారీ భవంతు నిర్మాణం శరవేగంగా చేస్తున్నారు. అటుగా ఎవరు వెళ్లకుండా దారికి అడ్డంగా డ్రమ్ములు పెట్టి మరి అక్రమ నిర్మాణం చేస్తున్న అధికారులకు కనిపించలేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.ఈ అక్రమార్కుడు బరితెగించి ప్రభుత్వ కబ్జా చేయడమే కాకుండా అందులో నిబంధనలు పాటించకుండా అడ్డగోలుగా భారీభవంతునిర్మిస్తుంటే అడ్డుకోవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించటం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.స్థానికులు మాట్లాడుతూఇది గతంలో విశాలమైనపెద్ద డ్రైన్‌ఉండేది.వర్షాకాలంముంపు సంభవించి నప్పుడు ప్రధానంగా ఈ డ్రైన్ ద్వారా దిగువకు నీరు వెళ్లి కొల్లేరులో కలుస్తుంది. కానీ నేటి యుగంలో అదికాస్త చిన్న డ్రైన్ గా ఏర్పడింది. కొంతమంది అక్రమార్కులు దొరికిన కాడికి, డ్రైన్ భూమిని కబ్జా చేశారు.నాయకులకి అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వ భూముల కబ్జా,అక్రమ భవన నిర్మాణాలు అడ్డుకోవలసిన బాధ్యత అధికారులకి ఉన్నట్టా? లేనట్టా?ఇంత జరుగుతున్న కన్నెత్తి చూడకపోవటంఏమిటి? ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# జగన్ రాక్షస పాలనను తరిమికొట్టిన ప్రజలు

### నిధుల కొరత ఉన్నా అభివృద్ధి,సంక్షేమం ఆగదు
### రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు




**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :**యలమంచిలి మండలం గంగడపాలెం గ్రామంలోరూ.10 లక్షలతో సిసి రోడ్డుకు శంకుస్థాపన, రూ12 లక్షలతో పుట్ పాత్ బ్రిడ్జి ప్రారంభోత్సవం, మట్లపాలెం గ్రామంలో రూ10లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన.ఉన్నత పాఠశాలలో మీటింగు హాలుకు రూ.20లక్షలతో శంకుస్థాపన.నార్ని మెరక గ్రామంలో సీసీ రోడ్డుకు రూ.10లక్షలతో శంకుస్థాపన. వడ్డీ లంక గ్రామంలో రూ 10 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన పనులకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామా నాయుడు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగాఏర్పాటు చేసిన సభలో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లా డుతూ జగన్ అయిదు ఏళ్ల రాక్షస పాలన పోయిందని ఒక మంచిలేదు, స్వతంత్రం గాని నవ్వుగాని లేదన్నా రు. రాష్ట్రంలో 14 లక్షలు కోట్లు అప్పులు తెచ్చి, పక్క దారి మళ్లించి, ఖజానాఖాళీ చేశారని మంత్రి అన్నారు .తెలుగుదేశం, బిజెపి, జనసేన ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అవకాశం ఇచ్చారని మంత్రి తెలిపారు. శనివారం నాలుగు గ్రామాల్లో ఆరు పనులకు రూ.72 లక్షలు పనులకు శ్రీకారం చుట్టామన్నారు. తెలుగు జాతికి భవిషత్తు, భావితరాలు వారికి మంచి భవిషత్తు అందిస్తామని మంత్రి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛను ఒకేసారి పెంచి, మూడు నెలలు ఏరియర్సు కలిపి రూ 7 వేలు ఇంటికి వచ్చి అందజేసాము. రూ 3 వేలు పింఛను రూ 4 వేలు, దివ్యాంగులకు రూ 3 వేలు నుండి 6 వేలు పెంచి అందజేసామని మంత్రి తెలిపారు.గత ప్రభుత్వం వెయ్యి రూపాయిలు పెంచడానికి అయిదు ఏళ్లు సమయం పట్టిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా ఇంటికి వచ్చి పెన్షన్ అందజేశారన్నారు. జగన్ ఐదు ఏళ్లలో ఒక్క డియస్సి గాని మెగా డియస్సి లేదని ఒక్క టీచరు పోస్టుఇవ్వలేదన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో ఏడు డియస్సి ఇచ్చి 1 లక్షా 75 వేలు ఉపాధ్యాయులు పోస్టులు ఇచ్చామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తొలి సంతకం డీఎస్సీ 16,500 పోస్టులకు మంజూరు చేశామని తెలిపారు. జగన్ ప్రభుత్వంలో లిక్కరు, గనులు, విలువైన భూములు అన్ని అమ్ముకు న్నారని, మరలా ప్రభుత్వం ఏర్పడితే అమ్ముకోటానికి ఏమీ లేదని ల్యాండు టైటిలింగు తెచ్చి ప్రజలుప్రైవేటు భూములు కొల్లగొడటానికి ప్లాన్ వేశారన్నారు. మన ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ల్యాండు టైటిలింగు యాక్టును ఒక సంతంలో ముఖ్యమంత్రి రద్దు చేసారన్నారు. ఆగస్టు 15 నుండి రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు తెలుస్తున్నామని, నిరుపేదకు కేవలం 15 రూపాయలకు మూడు పూటలు కడుపునిండా భోజనం చేయవచ్చునని తెలిపారు. సభలు సమావేశా లకు వచ్చినప్పుడు భారీ దండలు, బొకేలు, పూలదండ లు వేయవద్దని, వాటి స్థానంలో కూరగాయలు, నిత్య వసర సరుకులు ఇవ్వాలని అవి నిరుపేదలకు అంద జేస్తే వారి కుటుంబానికి ఒకరోజు భోజనం సమకూ ర్తుందని ప్రతి ఒక్కరు మంచి మనసుతో గమనించా లని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు కోరారు.ఈ కార్యక్రమంలో ఇంచార్చి తహశీల్దారు బాజీ సత్యనారాయణ, పంచాయతీ రాజ్ డిఇ కె.దుర్గా స్వామి నాయుడు, ఏఈ వర్దనపు శ్యాంబాబు, గ్రామ సర్పంచులు మల్లాడి ఉమా మహేశ్వరి, చల్లా వెంకట నాగ లక్ష్మి, వలవల లక్ష్మి,ఆడబాలచిట్టిబాబు, నాయకులు జీవి, పెచ్చేట్టి బాబు, మామిడిశెట్టి పెద్దిరాజు, పెనుమత్స రామభద్రి రాజు, జిల్లెళ్ళ రత్నరాజు,బోణం నాని, బొప్పన హరి కిషోరు, మాత రత్నం రాజు,పీతల శ్రీను వాసు, కదలి గోపాల రావు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




### 'నూజివీడు' అభివృద్ధికి
# పెద్ద పాలేరును అవుతా
### మంత్రి కొలుసు పార్థసారథి

**నూజివీడు, మేజర్ న్యూస్ :** నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద పాలేరును అవుతానని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.ముసునూరు మండలం గోపవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ పునప్రారంభించిన రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి గతంలో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా ఉండడంతో అదే గ్రామానికి చెందిన ఎన్,ఆర్,ఐ,కే,శివ 60 వేల ఆర్థిక సహాయంతో మరమ్మత్తులు చేపట్టిన పిమ్మట శనివారం సాయంత్రం4గంటలకు మంత్రి ప్రారంభించారు. పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిషత్ కోసరం ఎన్నో వేలకోట్లు ఖర్చు చేస్తుందని,దీన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అంతే కాకుండా నేను ఈ నియోజకవర్గానికి పెద్ద పాలేరులా పనిచేస్తానని, ఏకష్టం వచ్చినా నాదృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కా ష్కార మార్గం చూస్తానని తెలిపారు.నియోజకవర్గంలోని అన్ని రోడ్లు ఎన్,ఆర్,జీ, ఎస్,మరియు వన సంరక్షణ నిధులతో త్వరలో పూర్తి చేస్తామని అన్నారు గత ప్రభుత్వం ఖజానా మొత్తం కాలి చేసి ఇచ్చిందని కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవం, చిత్త శుద్దితో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళ్తుందని అన్నారు.రాష్ట్రంలో ప్రతీ పేదవాడు సొంత ఇల్లు ఉండాలనే దృఢ సంకల్పంతో ఉంది వచ్చే మార్చిలో ఇల్లు కట్టుకొనే ప్రతీ ఒక్కరికీ4,30లక్షలు ఆర్థిక సహాయం అందిస్తుంది అని దీన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు రానున్న 5సంవత్సరాలో రాష్ట్రంలో ఏఒక్కరూ ఇల్లు లేని పేదవాడు ఉండకూడదని ప్రభుత్వ లక్ష్యం అని దీన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆక్వా సాగుపై అధ్యయనం

### అంతర్జాతీయ సంస్థకు చెందిన ఏడుగురు ప్రతినిధులు పరిశీలన




**కైకలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో సుస్థిరమైన, పర్యావరణ అనుకూల ఆక్వా సాగుపై అధ్యయనం చేసేందుకు అంతర్జాతీయ ఆహార, వ్యవసాయ సంస్థకు చెందిన 7గురు ప్రతినిధుల బృందం శనివారం జిల్లాలోని కైకలూరు, ముదినేపల్లి, తదితర మండలాల్లో పర్యటించింది. బృంద సభ్యులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చేపల మేత పరిశ్రమలు పరిశీలించి, పలువురు మత్య సాగు రైతులతో వారి చేస్తున్న మత్స్య సాగు, పర్యావరణానికి ఎటువంటి హాని కలుగకుండా తీసుకుంటున్న చర్యలను రైతులను అడిగి తెలుసు కున్నారు. కర్బన వాయువులు 30 శాతం వరకు తగ్గించడానికి తీసుకుంటున్న చర్యలను కూడా రైతులను అడిగి తెలుసుకున్నారు. భుజబలపట్నంలోని ముదునూరి సీతా రామరాజు , ముదునూరి రామలింగరాజు, ముదునూరి సురేష్ రాజు 24 ఎకరాల చేపలను పరిశీలించి సుస్థిరమైన ఆక్వా సాగు, పర్యావరణ అనుకూలమైన ఆక్వా సాగు గురించి అడిగి తెలుసుకున్నారు. ముదినేపల్లి మండలంలోని సింగరాయపాలెంలోని గ్రోవెల్ చేపల మేత తయారీ కేంద్రాన్ని కూడా బృందం సభ్యులు, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి దృష్టికి ఆక్వా రైతులు తమకు నాణ్యమైన చేపల సీడ్ అందించాలని, ఆక్వా చెరువులకు అవసరమైన మంచినీటిని అందించాలని, అనధికారికంగా ఆక్వా సాగు చేసేవారిని అరికట్టాలని సమస్యలను తెలియజేయగా వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ కె.ఎస్.వి.నాగలింగాచార్యలను కలెక్టర్ ఆదేశించారు.

అం తర్జాతీయ ఆహార, వ్యవసాయ సంస్థ భారత ప్రతినిధి డా. కొండా చవ్వా, నేషనల్ బయో డైవర్సిటీ ఎక్స్పర్ట్, నేషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, సీమా భట్, లీడ్ టెక్నికల్ స్పెషలిస్ట్ సి ఎం. మురళీధరన్, ఆక్వాకల్చర్ స్పెషలిస్ట్ విష్ణు భట్, ఫైనాన్స్ స్పెషలిస్ట్ నీలకంఠ్ మిశ్ర, ఎన్విరాన్మెంటల్ మానేజిమెంట్ స్పెషలిస్ట్ నీనా కొషే ,సాఫిగార్డ్ స్పెషలిస్ట్ సలోమే ఏసుదాస్ ఉన్నారు.

బృందం వెంట ఏలూరు ఆర్డీఓ ఎన్ .ఎస్. కె.ఖాజావలి , మత్స్య శాఖ అదనపు డైరెక్టర్ డా.అంజలి, జాయింట్ డైరెక్టర్ కేఎస్వీ నాగలింగాచార్యులు, మత్యశాఖ అసి స్టెంట్ డైరెక్టర్లు, రెవిన్యూ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### బలివే రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి పార్థసారథి



**ముసునూరు,మేజర్ న్యూస్ :**ముసునూరు మండలం బలవే గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల,గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి శనివారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో మంత్రికి స్వాగతం పలికారు.అనంతరం స్వామివారిని మంత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితులు మంత్రికి వేదాశీర్వచనం చేశారు.

ఆలయ అధికారులు మంత్రి పార్థసారథిని దుశ్శాలువాతో సత్కరించి,స్వామివారి ప్రసాదాలను అందజేశారు. నూజివీడు ఆర్డీఓ వై.భవానీశంకరి, ఇరిగేషన్ ఎస్ఈ దేవ ప్రకాష్,డీఈ వై.అర్జునరావు,స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు

# దళిత క్రైస్తవులకు ఎస్.సి.హెూదా కల్పించాలి

## మత స్వేచ్ఛ, హక్కుల రక్షణ కల్పించాలి







**ఏలూరు,మేజర్‌న్యూస్ :** దళిత క్రైస్తవులకు గత 74 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్లు గుర్తింప చేయకపోవడాన్ని నిరసిస్తూ దేశ వ్యాప్త ఆందోళనలో భాగంగా ఏలూరులో నగర క్రైస్తవ శాఖల ఆధ్వర్యంలో శనివారం భారీర్యాలీ జరిగింది.స్థానిక జేవియర్ నగర్‌లోని అనులో ధ్రువి కత్తిడ్రల్ నుండి ర్యాలీ ప్రారంభమై కలెక్టరేట్ వద్దకు చేరుకుంది. అనంతరం జిల్లా కలెక్టర్ కు క్రైస్తవ మత ఫాదర్లు,బిషప్‌లు, పాస్టర్లు, సంఘ పెద్దలు వినత పత్రం సమర్పించారు. దళిత సిక్కులకు, దళిత బౌద్ధులకు ఎస్సీ రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం దేశంలోని దళిత క్రైస్తవులకు ఇంతవరకు ఎస్సీ రిజర్వేషన్లు కల్పించలేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్నో దశాబ్దాలుగా దళిత క్రైస్తవులు విద్యా, ఉద్యోగ రంగా ల్లోనూ,దళితులకు రాజ్యాంగం కల్పించిన రక్షణ విషయం లోనూ, హక్కుల విషయంలోనూ తీవ్రంగా వెనుకబడిపో యారని తెలిపారు.గత 74 సంవత్సరాలుగా నిరసన దీక్షలు శాంతి యుతంగా చేస్తున్న దళిత క్రైస్తవులను ఇకనైనా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు. 1956లో ఉద్యమాలు చేయగా సిక్కు మతం తీసుకున్న దళితుకు ఎస్సీ హెూదా కల్పించారని, అదేవిధంగా బౌద్ధమతం తీసుకున్న దళితులకు 1990లో ఎస్సీ హెూదాకల్పిం చారని, కానీ దళిత క్రైస్తవులకు ఎస్‌సి హెూదా ఇంతవరకు కల్పించక పోవడం విచారకరమని అన్నారు. ఈ కార్యక్ర మంలోఆర్.సి.యం పీఠాధిపతి మోస్ట్ రెవ.జయరావు పొలిమేర,ఐసిఎం ప్రిసైడింగ్ బిషప్ రైట్ రెవ.జాన్ ఎస్‌డి రాజు,ఆర్ సీఎం పీఠం వికార్ జనరల్ ఫాదర్ పి.బాల, ఫాదర్ జి, మోజెస్.ఫాదర్ ఐ.మైఖల్, తోట ఆంటోనీ ఫాదర్, పాస్టర్ పీవీరాజు, కార్పోరేటర్ మదిరి నిర్మల, జేవియర్ మాస్టర్, అబ్రహం మాస్టర్ ,నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికే వరప్రసాద రావు, కలతోటిడోమినిక్,మేతరఅజయ్,తోట ఎడ్వర్డ్ తదితరఅనేక మంది ఫాదర్లు,పాస్టర్లు,క్రైస్తవమత పెద్దలు,యువకులు పాల్గొన్నారు. తొలుత ర్యాలీని బిషప్ జయరావు పొలిమేర,ఐసిఎం బిషబ్ జాన్ ఎస్‌డిరాజు కథడ్రల్ చర్చి వద్ద ప్రారంభించారు. ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

## చింతలపూడి- టి.నర్సాపురం రహదారి బాగు చేయించండి



### మండలంలోని పలు సమస్యలు పరిష్కరించాలి -జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డికి వినతి




**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రమాద భరితంగా తయారైన చింతలపూడి టీ.నర్సాపురం ప్రధాన రహదారి బాగు చేయిం చాలని, మండల పరిధిలోని రోడ్లు,ఇతర సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ టీ.నర్సాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త యస్‌డి నాసర్ పాషా, జనసేన పార్టీ నాయకులు పాలేటి సత్తిబాబు శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి ని ఏలూరు కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. సామాజిక కార్యకర్త యస్ డి నాసర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏలూరు జిల్లా మండల కేంద్రమైన టి.నర్సాపురం ం చింతలపూడి ప్రధాన రహదారి వాహనదారుల పాలిట ప్రమాద భరితంగా తయారైందని, రోడ్డు బాగా గుంతలు ఏర్పడడంతో పాతిక కిలోమీటర్ల పైగా దూరమైన తెడ్లం,ప్రగడవరం మీదుగా ప్రయాణించాల్సి వస్తోందని వివరించారు. దీంతో దూరం, భారం రెండు పెరిగాయన్నారు చింతలపూడి టీ నర్సాపురం రోడ్డుతో పాటు ,గండిగూడెం, మక్కినవారిగూడెం,జీలుగుమిల్లి, బండి వారి గూడెం, ప్రధాన రోడ్లు వెంటనే మరమ్మతులు చేయాలని, టీ.నర్సాపురం మండల పరిధిలోని అంతర్గత రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, టీ,నర్సాపురంలో ఇంకా మిగిలి ఉన్న డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని,గండిగూడెంలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. కాలుష్యంతో పాటు ప్రయాణికులకు ఇబ్బందికరంగా తయారైన చింతలపూడి – టి.నర్సాపురం రహదారిలోని గుర్రాజు గుంట వద్ద చింతలపూడి పంచాయతీ చెత్త డంపింగ్ నిలిపివేయాలని, ఎర్ర చెరువు ప్రాంతం ముంపునకు సంబంధించి గత అనుభవాల దృష్ట్యా అధికారులు ఆ ప్రాంతాన్ని సందర్శించి సమీక్షించాలని, ముంపు నివారణకు తగు జాగ్రత్తలతో పాటు అక్కడ నివసిస్తున్న ప్రజల్ని అప్రమత్తం చేయాలని కోరారు.వరద నీరు చాకిరేవు చెరువులోకి దారి మళ్లింపు చర్యలు చేపట్టాలని కోరారు, టీ నర్సాపురం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్యం అందించాలి అన్నివేళలా వైద్యులు మందులు సిబ్బంది రేబిస్, స్నేక్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని, గ్రామాలలో విష జ్వరాలు ప్రబలకుండా వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ముందుగా జెసి కి ఒక మొక్కను అందజేసి శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాలేటి సత్తిబాబు, సామాజిక కార్యకర్త జామీల బేగం పాల్గొన్నారు.

## వేగవంతంగా బలివే వంతెన నిర్మాణ పనులు

### -మంత్రి పార్థసారథి ఆదేశం

**ముసునూరు,మేజర్‌న్యూస్ :** బలివే బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేయాలనీ రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. ముసునూరు మండలం బలివేలో తమ్మిలేరు పై 16 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను శనివారం సాయంత్రం మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ తమ్మిలేరు వరద సమయంలో తమ్మిలేరుకు అటువైపు ఉన్న విజయరాయికి వెళ్లే విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలకు రాకపోకలు స్తంభించా యన్నారు. బ్రిడ్జి నిర్మాణంలో రెండు స్లాబులు ఇంకా నిర్మించవలసి ఉందని, ప్రస్తుతం వర్షాలు, వరదలు తగ్గి, వాతావరణం అనుకూలించిన తరువాత వాటి నిర్మాణ పనులను వేగవంతం చేసి,త్వరగా పూర్తిచేసి, ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలన్నారు. నిర్మాణం పూర్తి అయ్యేలోగా విద్యార్థులు, ప్రజలు తమ్మి లేరుకు అటువైపు వెళ్లేందుకు కేవలం పాదచారులు వెళ్లేందుకు స్లాబుల స్థానంలో ప్రమాదం లేని విధంగా ఇనుప బెయిలీ షీట్లు ఏర్పాటుచేయాలన్నారు.

తమ్మిలేరుకు ఆవలి వైపు ర్యాంపు, తదితరాలు నిర్మాణం నిమిత్తం ప్రైవేట్ స్థలం సేకరించవలసి ఉందని, వారితో తాను స్వయంగా ఫోన్‌లో సంప్రతించి ఒప్పించడం జరిగిందన్నారు. సదరు భూ సేకరణకు సంబంధించి రెవిన్యూ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ముసునూరు మండ లంలో రోడ్లు, త్రాగునీరు, తదితర మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఏర్పాటుచేస్తానని మంత్రి చెప్పారు. 2014 తరవాత తెలుగుదేశం ప్రభుత్వ సమయంలో ఇళ్ళు మంజూరైన లబ్దిదారులకు గత వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదని, స్వంత స్థలంలో శంఖుస్థాపన చేసి, పునాదులు నిర్మించుకున్నవారికి కూడా ఇల్లు మంజూరు ఉత్తరువులు ఇవ్వని కారణంగా వారు ఇల్లు నిర్మించుకోలేకపోయారన్నారు.వారందరికీ బిల్లులు చెల్లిస్తామని, పునాదులు నిర్మించుకున్న వారికి కొత్తగా ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు. నూజివీడు ఆర్డీఓ వై. భవానీశంకరి, ఇరిగేషన్ ఎస్ఈ దేవ ప్రకాష్,, డీ ఈ వై. అర్జునరావు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
పశ్చిమ గోదావరి
ఆదివారం,
11 ఆగస్టు 2024


# అంబేద్కర్ స్మృతి వనం విధ్వంసంపై వైసిపి నిరసన



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ "సామాజిక మహా శిల్పంపై" కూటమి ప్రభుత్వ దాడిని రాజ్యాంగ నిర్మాతకు జరిగిన అవమానంగా భావిస్తూ వైయస్సార్ పార్టీ నేతలు, కార్యకర్తలు శనివారం పట్టణంలో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, ఎంపీపీ మైలబత్తుల సోనీ, చాగంటి సత్యనారాయణ, ఇంజే టిజాన్ కెనడి తదితరులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతకు కూటమి ప్రభుత్వం అవమానం చేసిందని విమర్శించారు. ఈ సందర్భంగా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, కొల్లా బత్తుల రవికుమార్, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, పప్పుల రామారావు, వంగలపూడి జకరయ్య,బర్రెజయరాజు, దొంగ మురళి కృష్ణ, వంగలపూడి యేసయ్య తదితరులు పాల్గొన్నారు అంబేద్కర్ నివాళులర్పించారు.

# హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయతో ఎంపీ 'పుట్టా' భేటీ



**న్యూఢిల్లీ / ఏలూరు మేజర్‌న్యూస్:** న్యూఢిల్లీ హర్యానా భవన్‌లో హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. గవర్నర్‌ను కలిసిన వారిలో పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ తేనేటి కృష్ణ ప్రసాద్ ఉన్నారు.

# 17న ఏలూరులో మాల పోరాట యోధుల మహా ర్యాలీ



**ఏలూరు, మేజర్ న్యూస్:** ఎస్సిల రిజర్వేషన్‌లపై సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని ఏలూరు జిల్లా మాల మహాశక్తి నాయకులు అభిప్రాయపడ్డారు. శనివారం ఏలూరులో జరిగిన మీడియా సమావేశంలో మాల సామాజిక వర్గ జాతీయ స్థాయి,రాష్ట్ర స్థాయి, జిల్లాస్థాయి నాయకులు ఎస్సి వర్గీకరణ పై ఆగస్టు 1వ తేదీన సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునః పరిశీలించాలని కోరుతున్నారనిఅన్నారు. సుప్రీంకోర్ట్‌తీర్పును వ్యతిరేకిస్తూ ఈనెల 17 వ తేదీన ఏలూరులో మాల పోరాట యోధుల ఆద్వర్యం లో భారీ ర్యాలీ నిర్వస్తున్నట్టు మెండెం సంతోష్ కుమార్,నేతల రమేష్, బాబు. అబ్బూరిఅనీల్. మత్తె బాబీ,ఏరికిపాటి విజయ్ తదితర అనేకమంది నాయకులు తెలిపారు. ఈర్యాలీ శాంతియుతంగా ఏలూరు పాత బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహంవద్దనుండి ప్రారంభమై వసంతమహాల్ మీదగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంటుందని చెప్పారు. సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పులో క్రిమిలేయర్ లను కూడా యాడ్ చేస్తే మొత్తం ఎస్ సి లతో బాటు ఉప కులాలు కూడా నష్టపోయే ప్రమాదం ఉంద న్నారు. ప్రభుత్వం ఓప్రక్క ప్రభుత్వ రంగసంస్థల ను నిర్వీర్యం చేస్తూ ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహిస్తుందని అన్నారు. వర్గీకరణపై సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు చూస్తుంటే ఎస్‌సి కులాల మధ్య రిజర్వేషన్‌ల చిచ్చు రగిల్చి మొత్తం ఎస్‌సిలకు బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను, రిజర్వేషన్‌లను ఎత్తేసే కుట్రకు ప్రభుత్వాలు కుట్రకు తెరలేపినట్టుకనిపిస్తుందని మాలసామాజిక నాయకులు అనుమానం వ్యక్తం చేశారు, ప్రభుత్వాలు 2021 జనాభా కుల గణన చేయకుండా ఏ లెక్కల ప్రకారం సుప్రీం కోర్ట్ ఎస్‌సి వర్గీకరణపై తీర్పు నిచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల17న ఏలూరులో నిర్వహించే ర్యాలీలో అంబేద్కర్ వారసులంతా జిల్లా నలుమూలలనుంది పెద్ద ఎత్తున కదలిరావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాజ్యాంగానికి విరుద్ధంగా సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పుపై ఆగస్టు 21వ తేదీన భారత్ బంద్ నిర్వహిస్తున్నట్టు నాయకులు వెల్లడించారు.

అంబేద్కర్ విగ్రహంపై దాడికి ఖండన ౦ విజయవాడలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన చారిత్రిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంపై ప్రకటన విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

# తక్షణమే రహదారులపై గోతులు పూడ్చండి

**అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బొలిశెట్టి**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం నుండి తణుకు రహదారిలో తీవ్ర వర్షాలతో గోతులమయమైన రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. తాడేపల్లిగూడెం ఓవర్ బ్రిడ్జి నుంచి ప్రత్తిపాడు వరకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అధ్వానంగా మారిన రహదారులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఆర్ అండ్ బి అధికారులతో పాటు పలు శాఖల అధికారులు ఉన్నారు. ఇప్పటికే ఈరోడ్లు టెండర్లు దశకు చేరుకున్న వర్షా బావ పరిస్థితుల నేపథ్యంలో నిర్మాణం జరగలేదని అతి త్వరలోనే ఈ రోడ్డును శాశ్వతంగా ఏర్పాటుచేందుకు కృషి చేస్తానన్నారు. గుంతల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి గాయాలు పాలవుతున్న నేపథ్యంలో వెనువెంటనే రోడ్లకు మరమ్మత్తులు చేయాల్సిందిగా ఆయన ఆదేశించారు. ఈ క్రమంలో తాడేపల్లిగూడెం నుండి అలంపురం వరకు ఆయన రోడ్లను పరిశీలించారు.

## టోల్ టాక్స్ ఆలోచన విరమించుకోవాలి : సిపిఎం డిమాండ్



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర రహదారులపై టోల్ టాక్స్ ఆలోచన విరమించుకోవాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు పాలకొల్లు పిపి రోడ్ పై నిరసన ప్రదర్శన నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి బిబలరాం సారధ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం విధించిన టాక్స్‌లు వాహనదారులనడ్డి విరుస్తున్నారని దీనిపై ఇంకా భారం వేయడం తగదని నినాదాలు చేశారు. ఇంకా ఈ ప్రదర్శనలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్వి గోపాలన్, పివి ప్రతాప్,కవురు పెద్దిరాజు, కర్రి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా సినీ హీరో మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలు



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** సినీ హీరో మహేష్ బాబు పుట్టిన రోజు వేడుకలను పాలకొల్లు మహేష్ బాబు అభిమాన సంఘం ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. సంఘ గౌరవ అధ్యక్షులు మేడికొండ శ్రీనివాస రావు చౌదరి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా కేకును పాలకొల్లు పట్టణ సీఐ రజిని కుమార్ కట్ చేసి అందరికీ పంచారు. ఆయన మాట్లాడుతూ సినీ హీరోల అభిమాన సంఘాలు సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అందరికీ మిఠాయిలు పంచారు. పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేశారు.

## మంత్రి నిమ్మల దృష్టికి ఈ-పంచాయతీ ఆపరేటర్ల సమస్యలు



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను శనివారం పాలకొల్లులో ఈ ౦ పంచాయతీ ఆపరేటర్లు కలసి వారి సమస్యలను వివరించారు. 2014 నుండి పంచాయితీ లలో పని చేస్తున్నామని,జీతాలు పంచాయితీ లలోని జనరల్ ఫండ్స్ నుంచి,15వ ఆర్థిక సంఘం నిధుల నుండి వస్తున్నారని, యం టి యస్ పద్ధతి ద్వారా జీతాలు ఇప్పించాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించి సకాలం లో జీతాలుప్రభుత్వం ద్వారా ప్రతీ నేల పడేలా చెయ్యాలని కోరారు. ఆపరేటర్ల సమస్యలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా లోని ప్రతీ మండలం నుంచి పంచాయితీ డేటా ఎంట్రీ ఆపరేటర్స్ ముగ్గురు చొప్పున పాల్గొన్నారు అని ఈ- పంచాయితీ ఆపరేటర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు గుత్తుల వాసు తెలిపారు.


# చంద్రబాబును విమర్శించే హక్కు జగన్‌కు లేదు

**అంగన్వాడి డ్వాక్రా సంఘాల ప్రతినిధి గుడాల సునీత**



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును విమర్శించే నైతిక హక్కు పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్ మోహన్ రెడ్డికి లేదని అంగన్వాడీ డ్వాక్రా సంఘాల రాష్ట్ర అధికార ప్రతినిధి గుడాల సునీత అన్నారు. శనివారంతెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి పొత్తూరి రామాంజనేయరాజు (రామరాజు), తెదేపా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడుల సూచనలు మేరకు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సునీత మాట్లాడారు. చంద్రబాబుపై జగన్ పత్రిక తప్పుడు కథనాలను ప్రచురిస్తుందని, అందులో వాస్తవం లేదన్నారు. గత ఐదేళ్ళు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాశనం చేశారని అన్నారు. దేశంలో రాజధానిలేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చేసిన ఘనత జగన్ కే దక్కుతుందని అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో నడిబొడ్డున ఉన్న అమరావతిని రాష్ట్ర రాజధానిగా శరవేగంతో తీర్చిదిద్దేందుకు సిఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని సునీత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా రాష్ట్రంలోని మహిళల స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చారని, దానిని కూడా ప్రతిపక్ష హోదా లేని జగన్ విమర్శిస్తూ లేనిపోని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి జరగలేదని సునీత అన్నారు. సిఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని, ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రతి హామీని తమ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందని సునీత అన్నారు. సమావేశంలో టీడిపి మహిళ విభాగ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు తిరుమాని శశిదేవి, ప్రధాన కార్యదర్శి పాల దుర్గా భవాని, కార్యదర్శి బొమ్మి రాజేశ్వరి, మాజీ ఎంపిటిసి చెల్లుబోయిన కనకదుర్గ, పార్లమెంట్ కార్యదర్శి అలవల మంగ తాయారు, పట్టణ తెలుగు మహిళ బస్వాని నాగమణి తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రి పీతానిని పరామర్శించిన మంత్రి 'నిమ్మల'



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పెనుగొండ ఎస్.వి.కే.పి.కళాశాలచైర్మన్, ప్రముఖలేసు వ్యాపారి పితాని సూర్యనారాయణ మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన సోదరులైన మాజీమంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణని కొమ్ము చిక్కాలలోని ఆయన ఇంటికి వెళ్లి మంత్రి డాక్టర్ నిమ్మలరామానాయుడు పరామర్శించారు. సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసిఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించి, ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పేరుపాలెంలో డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభం




**మొగల్తూరు,మేజర్‌న్యూస్:** మండలంలోని పేరుపాలెం సౌత్ చల్లా వారి మెరకలో నూతన డిజిటల్ క్లాస్‌రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు,టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణలు పాల్గొన్నారు. శనివారం జరిగినఈ కార్యక్రమంలో కొల్లాటి గోపికృష్ణ, గుబ్బల నాగరాజు, వనమాల శీను,నిప్పులేటి తారకరామారావు, చల్లా దానయ్య నాయుడు,మేలం బన్ను,అందే జగదీష్,తిరుమల ప్రకాష్,ఒసూరి రాంబాబు, తోట వెంకటేష్, నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## కేరళ వరద బాధితుల సహాయార్థం భీమడోలులో విరాళాల సేకరణ




**భీమడోలు,మేజర్‌న్యూస్:** కేరళవరద బాధితుల సహాయార్థం శనివారం భీమడోలు జంక్షన్‌లో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ మేరకు పలు వ్యాపార దుకాణాల వద్ద, బహిరంగ ప్రాంతాల్లో రైతు సంఘం నేతలు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన కేరళ ప్రజలకు ప్రజలంతా అండగా ఉండాలని, కేంద్రం జాతీయ విపత్తుగా ప్రకటించి పూర్తిస్థాయి నిధులు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు, కొర్ని అప్పారావు, శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ నిట్‌లో ప్రారంభమైన విద్యా సంవత్సరం


**- విద్యార్థుల రాకతో సందడి**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఏపీ నిట్)లోని బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు తరలివస్తుండటంతో ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. బీటెక్ లో మొత్తం ఎనిమిది కోర్సులకుగాను 480 సీట్లు ఉన్నాయి. వీటిలో 50 శాతం సీట్లును రాష్ట్ర విద్యార్థులతోను, మిగిలిన వాటిని ఇతర రాష్ట్రాల విద్యార్థులతోను జోసా, సి-సాబ్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తున్నారు. ఇటీవల 2024-25 విద్యా సంవంత్సరానికి సంబంధించి నిర్వహించిన కౌన్సిలింగ్‌లో మొత్తం 480 సీట్లకు అలాట్ మెంట్‌లు పూర్తయ్యాయి. సీటు అలాట్ మెంట్ పొందిన విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో ప్రాంగణానికొచ్చి తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలన చేయించుకోవటంతో పాటు ఫీజులు చెల్లించి ప్రవేశాలు పొందుతున్నారు. ఈ పరిశీలన ప్రక్రియ ఈ నెల 14 వరకు జరగనుంది. నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ బిఎస్.మూర్తి ఆధ్వర్యంలో, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో సెంటర్ ఇంఛార్జిగా డీన్ అకడమిక్ డాక్టర్ టి.కురుమయ్య, డిప్యూటీ సెంటర్ ఇంచార్జ్ లుగా ఆచార్యులు డాక్టర్ తపస్ పరమానిక్, డాక్టర్ రాముడు మాచవరపు వ్యవహరించారు. ప్రథమ సంవంత్సరం లో సీట్లు పొందిన విద్యార్థులందరికీ ఈ నెల 16న ఇండక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నారు. మొదటి రోజు మొత్తం 54 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు.

# ఎపి ఫిష్ ట్రేడర్స్ అండ్ ప్యాకర్స్ అసోసియేషన్ భవనం ప్రారంభం





**పాల్గొన్న కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ,ఎమ్మెల్యేలు అంజిబాబు, రఘురామకృష్ణంరాజు, ధర్మరాజు**

**భీమవరం, మేజర్ న్యూస్ :** ఉండి మండలం వాంద్రం గ్రామంలో సుమారు 10 కోట్లతో నిర్మించిన ఎపి ఫిష్ ట్రేడర్స్ అండ్ పాకెర్స్ అసోసియేషన్ భవనాన్ని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, భీమవరం, ఉండి, ఉంగుటూరు ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు, కనుమూరి రఘురామకృష్ణం రాజు, పత్సమట్ల ధర్మరాజు, టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు ప్రారంభించారు. అత్యాధునిక సౌకర్యాలతో సుమారు రూ 10 కోట్లతో భవనం నిర్మించడం అభినందనీయమని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ అన్నారు. భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ అందరి కలిసి పని చేస్తే రైతులకు మేలు జరుగుతోందని, రైతులు బాగుంటేనే అన్ని బాగుంటాయని, సంఘాలు పటిష్టంగా పని చేస్తే మరింత అభివృద్ధి సాధించవచ్చునని అన్నారు. చేపల రైతుల పరిస్థితి ప్రస్తుత పరిస్థితుల్లో ఇబ్బందిగానే ఉందని, రానున్న రోజుల్లో అన్ని మంచి జరుగుతాయని, కేంద్ర ప్రభుత్వం కూడా 6 శాతం టాక్స్ పీడ్స్ పై తగ్గింపు చేసిందని అన్నారు.

ఉండి, ఉంగుటూరు ఎమ్మెల్యేలు రఘురామకృష్ణంరాజు, ధర్మరాజు మాట్లాడుతూ ఆక్వాకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సహకారం అందిస్తున్నాయని, ఆక్వా జోన్ అంటేనే పశ్చిమ గోధావరి జిల్లా అని, రూ 0 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ భవనం ప్రజలకు వీలుఉండేలా ఉందని, రైల్వే అధికారులతో కూడా మాట్లాడి ఈ మార్గంలోని రైల్వే గెట్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ భవనం ప్రెసిడెంట్ యు కృష్ణప్రసాద్, కార్యదర్శి ఎండి మదన్, గాదిరాజు సుబ్బరాజు, ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, కారుమూరి సత్యనారాయణ మూర్తి, కాగిత సురేంద్ర, జనసేన, టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# వాహనాన్ని తప్పించబోయి చెట్టును ఢీకొట్టిన ఆటో

## ఐదుగురికి గాయాలు, ఏలూరు ఆస్పత్రికి తరలింపు






**పెదవేగి,మేజర్‌న్యూస్:** ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి రహదారి పక్కన చెట్టు మొదలును ఢీకొట్టి ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు గాయాలతో ఆస్పత్రి పాలయ్యారు. పెదవేగి ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. ఏలూరునుంచి చింతలపూడి ప్రయాణీకులతో వెళ్తున్న ఆటో పెదవేగి మండలం రామచంద్రపురం అడ్డరోడ్డు దాటిన తరువాత వేరొక వాహనాన్ని తప్పించే క్రమంలో ద్విచక్రవాహనదారుడు ఆటో వైపు వేగంగా రావడంతో ఆటోను రహదారి మార్జిన్లోకి దించాడు. మార్జిన్ మొత్తం బురదతో ఉండడంతో ఆటో అదుపు తప్పి సమీపంలో ఉన్న చెట్టు మోడును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చింతలపూడి మండలం దేశవరం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కాపుదాసి రవికుమార్. డ్రైవర్ పక్కనే ఉన్న దేశవరం గ్రామానికే చెందిన కాపుదాని బాస్కరరావు తీవ్రంగా గాయపడ్డారు. అలాగే లింగపాలెం మండలం సుందరావు పేటకు చెందిన కాట్రు మరియ, ముసునూరు మండలం వేల్పుచర్లకు చెందిన తాళ్లూరి కాంతమ్మ, బండి శైలజ గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు క్షతగాత్రులను ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు. దీనిపై కేసునమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

## మరమ్మతులు చెయ్యండి మహా ప్రభో

**గిరిజనుల ఆవేదన**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** కల్వర్టు మరమ్మతులు చేసి ఆదుకోండి ప్రభో అంటూ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జీలుగుమిల్లి నుంచి వంక వారి గూడెం వెళ్లేదారిలో ఉన్న కల్వర్టు సగం మేర కొట్టుకుపోయింది. ఈ రహదారి వెంట దాట్లవారిగూడెం, సీమల వారి గూడెం, వాడపల్లి కాలనీ, మడకవారిగూడెం మరియు ఆర్‌అండ్‌ఆర్ కాలనీలకు వెళ్లే ప్రధాన రహదారి కావడం గిరిజనులు, రైతులు అధికంగా ప్రయాణిస్తుంటారు. ఈకల్వర్టు దగ్గరసగంమేరరోడ్డు కొట్టుకు పోవడంతో మోటార్ సైకిల్ తప్ప మరే వాహనం వెళ్లే పరిస్థితి లేదు. ఈ రహదారిలో ఉన్న గిరిజనులు ఆసుపత్రులకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. గిరిజనుల ప్రధాన పంట అయిన ఆయిల్ ఫామ్ పంటను తరలించేందుకు ఈ రహదారి దగ్గర గా ఉంటుందని అదే ట్రాక్టర్‌పై వేరే గ్రామాల నుండి తరలించాల్సి వస్తే అధిక వ్యయం అవుతుందని పలువురు గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా విపత్కర పరిస్థితి నెలకొంటే అంబులెన్స్ వచ్చేందుకు అవకాశం లేదని అధికారులు వెంటనే ఈ రహదారిలో ఉన్న కల్వర్టుకు శాశ్వత మరమ్మత్తులను చేపట్టాలని పలువురు గిరిజనలు కోరుతున్నారు.

## శ్రీ కోదండ రామాలయ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పార్థసారథి



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి పోతవరపాడు గ్రామ శివారు గోపాలపురంలోని శ్రీ కోదండ రామాలయ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శనివారం పాల్గొన్ని, స్వామి వారిని దర్శించుకొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి వేదాంతి శేషుబాబు మంత్రి పార్థసారధికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## 12న రైతుల ఖాతాలో ధాన్యం సొమ్ము జమ

**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :**దాల్వా ధాన్యం కొనుగోలు చేసిన సొమ్ము రాష్ట్ర ప్రభుత్వం 660 కోట్లు బకాయి పడింది. దీంతో రైతులు ఆందోళనలు చేస్తున్నన్న నేపథ్యంలో మాజీ మంత్రి,ఆచంటఎమ్మెల్యేపితాని సత్యనారాయణ పరామర్శించడానికి వెళ్తున్న రైతులు,రైతుసంఘం నాయకులు ధాన్యం సొమ్ము జమ కాలేదని,ఆందోళనలో రైతాంగం ఉందని సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు.

దీనితో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో ఫోన్లో మాట్లాడారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు 200 కోట్లు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు 300 కోట్లు వివిధ జిల్లాలకు 165 కోట్లు ధాన్యం సొమ్ము ఈనెల 12వ తేదీ సోమవారం బ్యాంకు ఖాతాలో జమవుతుందని చెప్పారు. దీంతో కౌలు రైతులు రైతులు, రైతు సంఘం నాయకులు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌ను పారిశ్రామికవేత్తలు వినియోగించుకోవాలి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** సారూప్య పరిశ్రమలు వాటికి అవే సొంతంగా ఆదునిక యంత్రాలు సమకూర్చుకోలేని సందర్భంలో,అన్నీ కలిసి ప్రత్యేక ప్రయోజన సమాఖ్య ఉమ్మడిగా ఏర్పడి క్లస్టర్ డెవలప్మెంట్ పథకము లో టెక్నాలజీ అప్ గ్రేడేషన్ యంత్రాలు సమ కూర్చుకోవడానికి అవకాశము కలదని,ఈ అవకాశాన్ని పరిశ్రమల యాజమాన్యం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.

ఒకే రకమైన కార్యకలాపాలు నిర్వహిస్తూ దగ్గర దగ్గరగా సుమారు 10, 15 పరిశ్రమలు వున్న చోట అందరికీ ఉపయోగపడేలా క్లస్టర్ డెవలప్మెంట్ కార్యక్రమం ద్వారా కామన్ ఫెసిలిటీ సెంటర్ను ఏర్పాటుతో ప్రయోజనం పొందుటకు, ఐదు నుండి పది కోట్ల వరకు ప్రాజెక్టు విలువ కలిగిన పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వ గ్రాంటు 70 శాతం, రాష్ట్ర ప్రభుత్వ గ్రాంటు 20 శాతం, పరిశ్రమల యాజమాన్యం స్పెషల్ పర్పస్ వెహికల్ వాటా 10 శాతంతో, అలాగే 10 నుండి 30 కోట్లు ప్రాజెక్టు విలువ కలిగిన పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వ గ్రాంటు 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వ గ్రాంటు 20 శాతం, పరిశ్రమల యాజమాన్యం స్పెషల్ పర్పస్ వెహికల్ వాటా 20 శాతంతో కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని పరిశ్రమల యాజమాన్యాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ విషయాలపై అవగాహన కలిగించేందుకు పరిశ్రమల ప్రతినిధులతో ఆగస్టు 13వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు కలెక్టరేట్ నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరిశ్రమల యజమానులు, వారి ప్రతినిధులు తప్పక హాజరు కావలని తేలిపారు. ఏదైనా ఇతర సమాచారం కొరకు జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు సెల్ నెంబర్. 9959256522 నందు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

## భక్తులతో పోటెత్తిన చిన్న వెంకన్న ఆలయం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** శేషాచల కొండపై పోటెత్తిన భక్తులు శ్రావణమాసం మొదటి శనివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి శుక్రవారం రాత్రి కాలినడకన వచ్చి స్వామివారి ఆలయ ప్రాంతాల్లో వేచి ఉన్నారు.ఉదయాన్నే కేశఖండన శాల క్యూలైన్లలో, ప్రసాదం క్యూలైన్లు, అల్టిమేట్ కళ్యాణమండపం భక్తులతో పోటెత్తింది. తూర్పువైపు జంట గాలిగోపురం వరకు క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు అన్ని విభాగాలలో ఆలయ అధికారులు భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలుగకుండా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.సుమారు 50 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.అని ఆలయ వర్గాలు తెలిపాయి.

## చంద్రబాబు కటౌట్‌కి పాలాభిషేకం



**కైకలూరు,మేజర్‌న్యూస్:** కైకలూరు శ్రీ వేంకటేశ్వర స్వామి(మీసాల వెంకన్న స్వామి) వారి దేవస్థానం దగ్గర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ప్రైవేట్ దేవస్థానములకు ధూప,దీప నైవేద్యాలు నిమిత్తం ప్రతినెలా 10 వేల రూపాయలు ప్రభుత్వం ఇచ్చే విధంగా జి.ఓవిడుదల చేసినందుకు శాసన సభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సూచనలతో చంద్రబాబు కటౌట్‌కి పాలాభిషేకం చేసి అభినందనలు తెలియజేసిన అర్చకులు. కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ మాజీ ఉపాధ్యక్షులు యమ్.ఏ.రహీమ్,జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కె.కె.బాబు,తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధకృష్ణ, అధికార ప్రతినిధి లక్కింశెట్టి మోహన్,జిల్లా టిడిపి క్రిష్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి సదర్ల సూరి,ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు నిర్వహించిన పోలవరం ఎస్సై



**పోలవరం, మేజర్ న్యూస్ :**పోలవరం మండలం పట్టిసం అడ్డరోడ్డు వద్ద పోలవరం ఎస్ఐ పవన్ కుమార్ సిబ్బందితో శనివారం విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో 25 వాహన దారులకు ట్రాఫిక్ రూల్స్ వయలేషన్ పై ఈ చలనాలు విధించడం జరిగిందని హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించామని ఎస్ ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి, ఇతరమత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల రవాణా , అసాంఘిక కార్యకలాపాలు నివారించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలతో 12 మంది సిబ్బందితో పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన, గంజాయి, ఇతరమత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల రవాణా చేసిన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రహదారి మార్గాలలో ఎటిఎం, దేవాలయాలు, చర్చిలు, మసీదులు వద్ద అప్రమత్తంగా తిరుగుతూరాత్రి వేళల్లో పకడ్బందీగా గస్తీ విధులు నిర్వహిస్తున్నామన్నారు.రాత్రి వేళల్లో లాడ్జిలలో బస్సు సేషన్లో కొత్త వ్యక్తులు ఎవరైనా ఉంటే వారి వివరాలు ఆరా తీసి అనుమానిత వ్యక్తులని ప్రశ్నిస్తున్నామన్నారు.ఎటువంటి నేరాలు, అక్రమ రవాణాలు జరగకుండా వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి నాటు సారా, మద్యం. మత్తు పదార్థాలు అక్రమ రవాణాను అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని హెల్మెట్ ధరించాలని సూచించారు.

## రామచంద్రరావు మృతి సిపిఐకి తీరని లోటు



**ఏలూరు, మేజర్ న్యూస్:** సిపిఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్ లో సుదీర్ఘకాలం ఆఫీస్ కార్యదర్శి గా పనిచేసిన రామచంద్రరావు మృతి సిపిఐ కి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. రామచంద్రరావు ఆఫీసు కార్యదర్శిగా అనేక సేవలు అందించారని కొనియాడారు. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసి అందరికీ ఆదర్శనీయంగా నిలిచారని తెలిపారు. పార్టీ సమావేశాలు, సైద్ధాంతిక, రాజకీయ శిక్షణ తరగతులు జరిగినప్పుడు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా జరిగేటట్లు కృషి చేసే వారిని తెలిపారు. రామచంద్ర రావు మృతికి కుటుంబ సభ్యులకు, ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## 12న విజయవాడలో బికేఎంయు సమావేశం





**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేయంయు) రాష్ట్ర సమితి సమావేశం ఆగస్టు 12 తేదీన విజయవాడలో జరుగుతుందని బికేఎంయు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 12 సోమవారం ఉదయం 10:30 గంటలకు విజయవాడలో సిపిఐ రాష్ట్ర కార్యాలయం దాసరి భవనంలో సమావేశం ప్రారంభమవుద్దని ఆయన తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా బికేఎంయు జాతీయ అధ్యక్షులు పెరియా స్వామి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు కే రామకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుండి 8 మంది బీకేఎంయు రాష్ట్ర సమితి సభ్యులు సమావేశానికి హాజరవుతున్నట్లు తెలిపారు.

## ఎస్సై మౌనికను మర్యాదపూర్వకంగా కలిసిన యునైటెడ్ హ్యూమన్ రైట్స్ సభ్యులు

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఎస్సై మౌనికను శనివారం కాకినాడ జిల్లా యునైటెడ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తరపున జిల్లా అధ్యక్షులు ధరణికోట మురళి ఆధ్వర్యంలో జనరల్ సెక్రటరీ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు అనుపోజు వీరబాబు, సూరి శివకుమార్, గడిగట్ల సతీష్, మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి సంస్థ ద్వారా చేస్తున్న కార్యక్రమాల గురించి ఎస్సై మౌనికకు వివరించడం జరిగింది.

## తాడిపూడి ఎత్తిపోతల పథకం కాలువల పనులు పూర్తి చేయాలి



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:**తాడిపూడి ఎత్తిపోతల పథకం కాలువల పనులు వెంటనే పూర్తి చేయాలని,అందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయింపు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు.శనివారం ద్వారకాతిరుమండలం ఎం.నాగులపల్లి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆవరణలో తాడిపూడి ఎత్తిపోతల పథకం ఆయకట్టు రైతుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి గారపాటి చంద్రరావు అధ్యక్షత వహించారు. సమావేశంలోరైతుల సమస్యలు చర్చించి తీర్మానాలు ఆమోదించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని 2 లక్షలు ఎకరాలకు సాగునీరు అందించే తాడిపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయకపోవడం వలన రైతాంగం ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.ద్వారకా తిరుమల, దెందులూరు మండలాల్లో వేలాది ఎకరాలకు తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించే అవకాశం ఉన్నా నిధులు కేటాయింపు లేకపోవడం వలన కాలువల పనులు పూర్తి కాలేదన్నారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం పేరుతో భూ సేకరణ చేసి కొంతమంది రైతులకు పరిహారం కూడా ఇవ్వలేదన్నారు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు,మండల అధ్యక్షులు బోయపాటి సత్యనారాయణ మాట్లాడుతూ తాడిపూడి ఎత్తిపోతల పథకం కాలువల పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.ఈనెల 12వ తేదీన ఏలూరు లోని జిల్లా కలెక్టరేట్ లో జరిగే మీకోసం కార్యక్రమంలోజిల్లా కలెక్టర్‌కు ఆయకట్టు రైతులతో సామూహిక రాయబార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రైతులంతా కలెక్టరేట్‌కు తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరవల్లి సత్యనారాయణ,గోవాడ గోపాలం, గుర్రం రాంబాబు,ఈడే మురళీకృష్ణ, పోలుకొండ నాగరాజు,ఎంట్రపాటి రాజు,మద్ది రాముడు,చల్లగాలి వీరభద్రం,వై.త్రిమూర్తులు,గారపాటి సత్యనారాయణ వివిధ గ్రామాలకు చెందిన ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## హిందీ లేఖన పోటీల విజేతలకు బహుమతులు



**ఏలూరు, మేజర్ న్యూస్:** స్థానిక పవరుపేటలోని హిందీ నికేతన్ వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం నాడు 5,6,7 తరగతుల విద్యార్థులకు హిందీ భాషా లేఖన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేసినట్లు హిందీ నికేతన్ కార్యదర్శి పి కవితా కుమారి తెలియజేశారు. హిందీ నికేతన్ అధ్యక్షులు వి వెంకట స్వామి మాట్లాడుతూ వినడం,చదవడం, వ్రాయడం, మాట్లాడటం ఈ నాలు గింటినీ భాషా కౌశలాలంటారని,నేడు విద్యార్థులు భాషను వ్రాయడంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, అందుకే ప్రతిరోజు భాషా లేఖన అభ్యాసం చేయించాల్సిన అవసరం ఉందన్నారు.భాషా లేఖనం వలన విద్యార్థులలో పదాలను విని అర్థం చేసుకొని వ్రాసే సామర్థ్యం పెరుగు తుందని,భాషలోని విరామం, అర్ధవిరామం వంటివి అలవాటవడంతో పాటుగా అక్షరాలను అందంగా వ్రాయటం అలవాటు చేసుకుంటారని అన్నారు.రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ లేళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1950 సంవత్సరంలో స్వర్గీయ పిన్నింటి సత్యనారాయణ చే స్థాపించబడిన హిందీ నికేతన్ సంస్థ నేటికీ హిందీ సేవ చేయడం ముదావహమనిఅన్నారు.

ఇదే సందర్భంలో ప్రముఖ హిందీ కవి తులసీదాస్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.హిందీ పండిత శిక్షణ కళాశాల లెక్చరర్ పిఎం మోహన్ కుమార్ తులసీదాసు గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. మొత్తం 61 మంది పాల్గొన్న ఈ లేఖన పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను వరుసగా కె భువన,సి హెచ్ తాన్య, ఎండి ఆర్వాజ్‌ఖాన్‌పొందగాప్రోత్సాహక బహుమతులను బి నిశాల్ వర్మ, పి పూజిత పొందారు. ఈ కార్యక్రమంలో హిందీ పండితులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## త్వరలో కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు





జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్



**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లాలో పనిచేస్తున్న అన్ని పోలీస్ స్టేషన్ కోర్ట్ కానిస్టేబుల్ తో ఈరోజు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కోర్ట్ మానిటరింగ్ సెల్‌ను జిల్లాలో ఏర్పాటు చేస్తామని, కోర్టులో జరిగేఅన్ని విచారణలపై ఈ కోర్టు మానిటరింగ్ సిస్టం ద్వారా పర్యవేక్షణ జరుగు తోందని తెలిపారు.ప్రతి కేసులో విచారణకు ఈ కోర్ట్ మానిటరింగ్ సిస్టంలో పనిచేసే సిబ్బంది కోర్టు వారికి సహాయ సహకారాలు అందించి ముద్దాయికి శిక్ష పడే విధముగా ఉండేలాగా కోర్ట్‌ఏర్పాటు చేస్తున్నట్లుగా వివరిం చారు. ముద్దాయిలకుశిక్ష పడట కొరకు కోర్టు కానిస్టేబుల్ విధి నిర్వహణచాలా ప్రముఖమైన దన్నారు.అధికారులు కేసు నమోదు చేసిన వెంటనే సదరు కేసులో దర్యాప్తును పూర్తి చేసి ఛార్జ్ షీట్ ను కోర్టులో ఫైల్ చేసిన తర్వాత ముద్దాయికి శిక్ష పడుటలో ప్రముఖమైనటువంటి పాత్ర గురుతరమైనటువంటి బాధ్యత కోర్టు కానిస్టేబుల్ పై ఉన్నదనిఎస్పీ పేర్కొన్నారు.

ఏలూరు జిల్లాలో ఎవరైనా నేరస్థుడు నేరం చేయాలంటే వెన్నులో వణుకు పుట్టే విధముగా కోర్టుల్లో ముద్దాయిలకు శిక్షలు పడే విధముగా కోర్టు కానిస్టేబుల్ విధి నిర్వహణ చేయాలని,ఒక ముద్దాయి శిక్ష నుంచి తప్పించు కుంటే అది సమాజానికి చెడు చేస్తుందని, తెలిపారు. ఉద్యోగ నిర్వహణలో ఎవరైనా అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఉద్యోగ నిర్వహణలో ప్రతిభ కనబరిచిన కోర్టు కానిస్టేబుల్‌లకు నగదు,ప్రశంసా పత్రంతో సత్కరిస్తామని ఎస్పీ పేర్కొన్నారు.

## నగరపాలక సంస్థచే దోమల నివారణ కార్యక్రమం

**ఏలూరు, మేజర్‌న్యూస్ :** స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ప్రోగ్రాంలో భాగంగా ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులు రాకుండా మలేరియా విభాగం వారితో 27వ డివిజన్ లోని చొదిమెళ్ళ, పెద్ద మాలపల్లి, చిన్న మాలపల్లి, కాపుల బజారు, గౌడ్ బజార్, తదితర ప్రాంతాల్లో దోమల లార్వా నిర్మూనలకు స్ప్రేయింగ్ చేశారు. మురుగు కాలువ కల్వర్టు కింద ఫాగింగ్, ఖాళీ స్థలలోఉన్న నిలవనీటిలో ఆయిల్ బాల్స్ వేయడం జరిగిందని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా .మాలతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కార్యక్రమంలో నాయకులు యడ్లపల్లి శివ, మలేరియా ఇన్స్పెక్టర్ దత్తి వేణుగోపాల్ స్వామి , మలేరియా మేస్త్రి డి. దుర్గారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సోమేశ్వరరావు, ఆరోగ్య కార్యదర్శి, ఆశా కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేద్దాం


**బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకటరామ ప్రసాద్**



**కైకలూరు,మేజర్‌న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేద్దాం మనలో ఉన్న దేశభక్తిని ఎలుగెత్తి చాటుదాం మనకు స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు నిండిన సందర్భంగా కులమ తాలకతీతంగా జాతీయ తాభావాన్ని బహిర్గతం చేస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శవంతంగా నిలబడదా మన్నారు. ఈ హర్గర్ తిరంగాలో ప్రతి ఒక్క బిజెపి కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు మీ వీధిలో మీ వాడలో మీ ఊరిలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్కరిని చైతన్యవంతులు చేయవలసిందిగా కిసాన్ మోర్చా కోరి ప్రార్థిస్తుందని జిల్లా అధ్యక్షులు కీర్తి వెంకట రాంప్రసాద్ కోరారు. ఆగస్టు 15 నాటికి ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగిరే విధంగా చర్యలు తీసుకుందామని కిసాన్ మోర్చా నేను నాదేశం జాతీయ జెండా తోటి సెల్ఫీ దిగి హర్గర్ స్థిరంగా లో ఆ చిత్రాన్ని అప్లోడ్ చేసి కేంద్ర ప్రభుత్వం సమర్పించే సర్టిఫికెట్ను ప్రతి ఒక్కరూ పొంది వారిలో ఉన్న జాతీయతను చాట వలసిందిగా తెలియచేశారు.

## ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయం

**ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** దేవుని సేవే ప్రధానంగా నిర్వహించే ఎల్ ఎల్ ఎం మందిర నిర్వాహకులు సేవలందించడం మానవసేవే మాధవ సేవ అని నిరూపిస్తున్నారని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలో శనివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎక్కువగా అంటూ వ్యాధులు ప్రభలే కాలంలో మెడికల్ క్యాంపు నిర్వహించి పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. గతంలో కూడా జయ బాబు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని అదేవిధంగా మరిన్ని సేవా కార్యక్రమాల్లో ముందుండి పేద ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. జయ బాబుని స్ఫూర్తిగా తీసుకొని మరింతమంది పేద ప్రజల సేవలందించేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎల్ ఎం మందిర నిర్వాహకులు, పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, దళిత నాయకులు చాపల రమేష్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## తూ.గో, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ఇసుక లభ్యత వివరాలు

**భీమవరం,మేజర్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఉసులుమర్రు– 12,545 మెట్రిక్ టన్నులు,పెండ్యాల– 1,19 ,150 మెట్రిక్ టన్నులు, నిడదవోలు మండలం పందలపర్రు – 42,208 మెట్రిక్ టన్నులు, అలాగే బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావుల పాలెం మండలం రావులపాడు–1 – 3,798 మెట్రిక్ టన్ను లు, రావులపాడు–2 – 1,700 మెట్రిక్ టన్నులు ఇసుక శనివారం నాటి కి అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

## వైసిపికి,లీగల్ సెల్‌కి రాజీనామా



**ఏలూరు, మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పదవికి, వైసీపీకి చిన్నం స్టీఫెన్ సుధీర్ శనివారం రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తన సహచరులతో చర్చించాక ఏ పార్టీలో చేరాలనే విషయం వెల్లడిస్తానని తెలిపారు.